క్లుప్తంగా

నేడు మెగా వైద్యశిబిరం

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రం రామలింగేశ్వర థియేటర్ రోడ్‌లోని పాత నవత ట్రాన్స్‌పోర్ట్ స్థలంలో శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం చైర్‌పర్సన్, గండూరి ట్రస్ట్ నిర్వాహకుడు గండూరి కృపాకర్ గురువారం విలేకరులకు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్యశిబిరాన్ని పలు ప్రైవేట్ ఆస్పత్రుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం



ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసుల సంక్షేమ సంఘం నాయకులు

సూర్యాపేటటౌన్ : పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని ఎస్పీ నరసింహ అన్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ నరసింహను గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర పోలీసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు రామచందర్ గౌడ్, సభ్యులు అంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ నర్సింహ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లోని పిల్లల హాజరు పట్టికలు, ఆహార పదార్థాలను, విద్యార్థుల యాక్టివిటీస్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

భానుపురి : సదరమ్ సర్టిఫికెట్ కలిగి ఉండి మార్చిలో గడువు ముగిసిన వారంతా రెన్యువల్ చేసుకునేందుకు మీసేవ కేంద్రాలు లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22, 25, 28 తేదీల్లో యూడీఐడీ రిజిస్ట్రేషన్, యూడీఐడీ క్యాంపు ఉంటాయని తెలిపారు.

పేద విద్యార్థులకు బిగ్‌హెల్ప్ సంస్థ చేయూత

అర్వపల్లి : పేద విద్యార్థులకు బిగ్‌హెల్ప్ సంస్థ అవసరమైన సేవలను అందిస్తుందని బిగ్ హెల్ప్ ఫౌండేషన్ తెలంగాణ, ఏపీ రాష్ట్రాల కార్యదర్శి మల్లేష్ అన్నారు. అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో బిగ్‌హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ పేరుతో సంస్థ ఆధ్వర్యంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని శ్రావ్యకు గురువారం పరీక్ష కిట్, డ్రైఫ్రూట్స్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెండు రాష్ట్రాలలో సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్. నాగయ్య పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీమాన్ అరుట్ల రవికుమారచార్యులు, శ్రీమాన్ అరవిందచార్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రుణ విమోచన నారసంహిత మహాయాగం, పూర్ణ హుతి, చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చకిలం క్రిష్ణ కుమార్, బందకవి క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి రూ.4 లక్షలు ఇవ్వనుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ కోరారు. గురువారం మామిడాల గ్రామంలో సాంస్కృతిక కళా సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం సభ్యులు బీర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, శంకర్, ఉపేందర్, వేణు, మంజుల, రాధ, స్రవంతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

చివ్వెంల : పదో తరగతి విద్యార్థుల కోసం కలెక్టర్ పంపిన పరీక్ష ప్యాడ్లను గురువారం మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం గిరి ప్రసాద్ గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రూబీనా, షరీఫ్, నాగస్వామి, ఏడు కొండలు, వీరస్వామి, కావ్యశ్రీ, సన్న కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటికి కటకట



ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పట్టుకుంటున్న ఆత్మకూరు గ్రామస్తులు

- ముదురుతున్న ఎండలు.. అడుగంటుతున్న భూగర్భ జలాలు
- బోరుబావులు వట్టిపోవడంతో నీటి సరఫరాకు ఇబ్బందులు

ఆత్మకూరు (ఎస్) : మండలంలో తాగునీటి సమస్య మొదలైంది. ఎండలు ముదరడం, గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, గ్రామపంచాయతీ బోర్లు అంతంత మాత్రంగానే పోస్తుండడంతో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం, పది రోజులుగా పలు గ్రామాల్లో నీటి సమస్య నెలకొంది. ప్రధానంగా మండల కేంద్రంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. మండల కేంద్రానికి మిషన్ భగీరథ నీరు సరిపోను రావడంలేదు. దీనికితోడు కొన్ని ప్రాంతాలకు పైపులైన్ కూడా ఇంతవరకు వేయలేదు. ఈ ప్రాంతాలకు గ్రామపంచాయతీ బోర్ల ద్వారానే మంచినీరు సరఫరా అవుతోంది. అయితే ఈ ఏడాది భూగర్భ జలాలు వేగంగా పడిపోయి బోర్లన్నీ వట్టిపోయాయి. గ్రామపంచాయతీ బోర్లలో కూడా నీరు తగ్గడంతో గ్రామానికి సరిపోను మంచినీటిని అందించలేకపోతున్నారు. దీంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తోసుకొచ్చి ఉదయం, సాయంత్రం వేళల్లో సరఫరా చేస్తున్నారు.

ప్రైవేట్ బోర్లు అద్దెకిచ్చే పరిస్థితి లేదు..

చాలా వరకు మండల పరిధిలోని గ్రామపంచాయతీల బోర్లు వట్టిపోయాయి. దీంతో ఆయా గ్రామాల్లో తీవ్ర మంచినీటి సమస్య ఉంటోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా బోర్లను అద్దెకు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు వ్యక్తులు బోర్లను అద్దెకు ఇచ్చేలా కనిపించడం లేదు. వరి పొలాలు మరో పది నుంచి 20 రోజులపాటు నీటిని అందిస్తేనే బయటపడే అవకాశం ఉంది. దీంతో తమ పొలాలను వదిలేసి గ్రామపంచాయతీ వారికి నీటిని ఇవ్వలేమని చాలామంది రైతులు చెబుతున్నారు. చేసేదేమీ లేక పంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు ఆటోలు, బైకులపై వెళ్లి వ్యవసాయ బావుల వద్ద నుంచి మంచి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొంది. మార్చి నెలలోనే మంచినీటి సమస్య ఇలా ఉంటే మరో రెండు నెలలపాటు ఎలా నెట్టుకురావడం అని ఇటు ప్రజలు, అటు గ్రామపంచాయతీ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

మంచినీటి సమస్య తీర్చాలి



గ్రామంలో వారం, పది రోజులుగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. గ్రామపంచాయతీ బోర్లు పోయకపోవడంతో నల్లాల ద్వారా నీటి సరఫరా కావడం లేదు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోస్తున్నా పెద్ద గ్రామం కావడంతో ఆ నీరు కూడా సరిపోవడంలేదు. అధికారులు శాశ్వతంగా నీటి సమస్య లేకుండా చూడాలి.

– పోరెండ్ల సత్తయ్య, ఆత్మకూర్(ఎస్)

ఇబ్బందులు అవుతున్నాయి



గ్రామంలో కొద్దిరోజులుగా మంచినీటికి ఇబ్బందులు ఎదురవుతున్నారు. పంచాయతీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నప్పటికీ ఆ నీరు సరిపోవడం లేదు. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న రోజుల్లో సమస్య మరింత తీవ్రం అవుతుంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– అబ్బుగాని మల్లయ్య, ఆత్మకూర్(ఎస్)

బీఆర్‌ఎస్ శ్రేణుల జోష్



సూర్యాపేటలో నిర్వహించిన ర్యాలీలో జెండా ఊపుతూ ప్రజలకు అభివాదం చేస్తున్న కేటీఆర్



కేటీఆర్‌కు తిలకం దిద్దుతున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి సతీమణి సునీత



బీఆర్‌ఎస్ సభకు తరలివెళ్తున్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

అభివృద్ధి అంటే ఆర్థిక గణాంకాలే కాదు



సెమినార్‌లో పాల్గొన్న ధర్మార్జున్

భానుపురి : మానవ అభివృద్ధి అంటే ఆర్థిక గణాంకాలే కాదని, మనిషి సంతోషకర జీవితాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. అంతర్జాతీయ ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ డే సందర్భంగా గు రువారం భూటాన్ రాజదాని థింపు నగరంలో మా నవాభివృద్ధి – హ్యాపీనెస్ ఇండెక్స్ అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. భూటాన్ నోర్బులింగ్ యూని వర్సిటీ, బుద్ధిస్ట్ సొసైటీలు సంయుక్తంగా నిర్వహించిన ఈ సెమినార్‌లో ప్రొఫెసర్ సుఖ్ దేవ్ తోరాట్, నోర్బులింగ్ యూనివర్శిటీ చైర్మన్ కుంజాంగ్ డ్రుక్పా, బుద్ధిస్ట్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అంతర్జాతీయ సమన్వయకర్త మల్లేపల్లి లక్ష్మయ్య, బుద్ధిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు చంద్రబోజీ పాటిల్, పరందాములు, తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ లింబాద్రి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



మాట్లాడుతున్న జిల్లా అదనపు పీడీ శిరీషా

తుంగతుర్తి : జాతీయ ఉపాధి హామీ పనులను పారదర్శకంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా అదనపు పీడీ శిరీషా అన్నారు. ఉపాధి హామీ పనులపై గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో సంవత్సరం పాటు ఉపాధి హామీ పనులను నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధిహామీ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల మధ్య రూ.6,15,900 అదనపు చెల్లింపులు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వెంటనే వాటిని రికవరీ చేయాలని ఆదేశించారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సిబ్బంది అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా క్వాలిటీకంట్రోల్ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ ఆశరాణి, ఎంపీడీఓ శేషుకుమార్, ఎంపీఓ సందీప్, ఏపీఓ కృష్ణ, ఎస్‌ఆర్పీలు సాయిలు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ట్స్ ప్రదర్శన ప్రారంభం



ఆర్ట్స్ ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఊర రామ్మూర్తి

సూర్యాపేట : కళలను కళ్లకు కట్టినట్టుగా చూపించేదే ఆర్ట్ అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, ఉండ్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ ఊర రామ్మూర్తి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మున్సిపల్ ఆఫీసు రోడ్డులో ఆనంద్ ఆర్ట్స్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టిస్టులను అంతర్జాతీయ స్థాయికి తీసుకుపోవడానికి ప్రముఖ ఆర్టిస్ట్ శీరంశెట్టి ఆనంద్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఒకప్పుడు బుద్ధుడు ఏ విధంగా బతి కాడు, ఏ విధంగా ప్రజలకు బోధనలు అందించా డు, ప్రజలు ఏ విధంగా జీవించారు అనే విషయాలను కళ్లకు కట్టినట్టుగా ఆర్ట్ ద్వారా చూపించారని అన్నారు. కళలను కాపాడే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎడిటర్, సీనియర్ జర్నలిస్టు డేగల జనార్దన్, గోల్డ్ మెడలిస్టు, సీనియర్ జర్నలిస్టు బంటు కృష్ణ, ప్రముఖ కవి మహమ్మద్ అమిద్‌ఖాన్, బాల భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఉన్న బడ్జెట్‌ను సవరించాలి



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రవి

భానుపురి : తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్‌ను సవరించాలని సీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి జి.రవి అన్నారు. గురువారం స్థానిక పద్మశాలీ భవన్‌లో ఎస్కే నజీర్ అధ్యక్షతన ఎంసీపీఐ (యూ) రాష్ట్రస్థాయి తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం రూ.11వేల కోట్లు కేటాయించడం అన్యాయమన్నారు. మే 12నుంచి ఏడాది పాటు మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, ఎస్ రెడ్డి, హంసా రెడ్డి, మంద రవి, పోతుగంటి కాశీ, జిల్లా నాయకులు ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌కు అనుగుణంగా లేని బడ్జెట్

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం చేవెళ్లలో చేసిన డిక్లరేషన్‌కు తగినట్లుగా రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు జరగలేదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. గురువారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కేవీపీఎస్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దళితుల సంక్షేమం కోసం బడ్జెట్‌ను కాగితాల్లో పెంచుతూ ఖర్చుల్లో తగ్గిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, టేకుల సుధాకర్ పాల్గొన్నారు.

అర్వపల్లి : విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో ప్రభుత్వం మొండిచేయి చూపిందని ప్రగతిశీల తల్లి దండ్రుల సంఘం (పీపీఎల్) రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య విమర్శించారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో పీపీఎల్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఉయ్యాలవాడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

- ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : అర్హులందరికీ అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. ఉయ్యాలవాడ గ్రామానికి 110 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామాల్లో ఇళ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ చామంతినరేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, బీరవోలు విక్రంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, డీఏఓ శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్లు బైరబోయిన సైదులు, జలేందర్, దల్వాయి శ్రీధర్, మహరాజు, పాశం భాస్కర్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, పిట్టల రాంబాబు, తొట్ల అంజయ్య, నరేష్, నిమ్మల కుమార్, ఉగ్గం లింగరాజు, వజ్జె చిన్నవీరయ్య, రవీందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలి



చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యంతో ఉండాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మిర్యాలలో ఇటీవల హత్యకు గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్యగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ. లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, పసుల అశోక్ యాదవ్, నరేష్, పాపయ్య, బొల్క సైదులు, వెంకట్‌రెడ్డి, కుంట్ల సురేందర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



పెన్‌పహాడ్ : పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న అధికారులు



అర్వపల్లి : జెడ్పీహెచ్‌ఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ బాలునాయక్

తిరుమలగిరి : పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య గురువారం తెలిపారు. తిరుమలగిరి మండల కేంద్రంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది, ఫాతిమా పాఠశాలలో 198 మంది, కృష్ణవేణి పాఠశాలలో 185 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే (8 గంటలకు) హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌లు, డీఓలు బత్తిని విష్ణుమూర్తి, ఎం.శ్రీనివాస్, బురహానోద్దీన్, ఎల్లయ్య, దామెర శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : పదో తరగతి పబ్లిక్ వార్షిక పరీక్షల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. గురువారం పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 312మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు.

నూతనకల్ : పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నూతనకల్, మద్దిరాల మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 360మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు మండల విద్యాధికారి రాములునాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ, విజయమేరి బీ పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏ కేంద్రంలో 179మంది, బీ కేంద్రంలో 181మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో శుక్రవారం నుంచి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఇన్విజిలేటర్లకు అవగాహన కల్పించారు. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 670 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్, కేజీబీవీలలో పదో తరగతి పరీక్షలకు సంబంధించి రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ బి. బాలునాయక్ తెలిపారు. గురువారం రెండు కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ రెండు కేంద్రాలలో 290 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీఎస్‌లు భాస్కర్, రామారావు, డీఓలు వెంకటి, శివరాత్రి వెంకన్న, సిబ్బంది శంకర్, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి. మల్లేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్) : పదో తరగతి పరీక్షలకు సంబంధించి మండలవ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే వాటిలో విద్యార్థుల హాల్ టికెట్ నంబర్లు వేయడంతోపాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది, మోడల్ స్కూల్‌లో 106మంది, నెమ్మికల్ పీజీఎఫ్ పాఠశాలలో 143 మంది విద్యార్థులు పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశారు. గురువారం ఎంఈఓ ధారాసింగ్ ఎమ్మార్సీ భవనంలో ఇన్విజిలెటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

స్వాతంత్ర్య పోరాటంలో సేవాదళ్‌ది ముఖ్యపాత్ర



మాట్లాడుతున్న జితేందర్

భానుపురి : స్వాతంత్ర్య పోరాటం సేవాదళ్ ముఖ్య పాత్ర వహించిందని సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతజయంతి ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలకుల నియంతృత్వ, దమనకాండలకు వ్యతిరేకంగా సేవాదళ్ పోరాటం చేసిందని అన్నారు. హిందుస్థాన్ సేవాదళ్‌కు మొదటి అధ్యక్షుడిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పనిచేశారని తెలిపారు. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క సేవాదళ్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పీసీసీ అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞాన సుందర్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, కార్యదర్శి రుద్రంగి రవి, మకట్‌లాల్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములకొండ పద్మ, ప్రధాన కార్యదర్శి దివ్య పాల్గొన్నారు.

మంద కృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ



తిరుమలగిరిలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తిరుమలగిరి: మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం ద్వారానే వర్గీకరణ సాధ్యమైందని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు శాసన సభ ఆమోదం తెలిపినందున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మూడు దశాబ్దాల పోరాటమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి శ్రీను, వేముల వెంకన్న, శ్రీనివాస్, రవి, మహేష్, నగేష్, సోమయ్య, కొండయ్య, సుధీర్, చంద్రయ్య, అనుదీప్, రవి, సిద్ధార్థ, రాఘవ, భరత్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

తిరుమలగిరి : వెలిశాల గ్రామ పంచాయతీ పరిధిలోని ఎక్స్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ బి.లాజర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశానుసారం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి భీమ్‌సింగ్, కార్యదర్శులు భీమ్‌జా, కె.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం సభ్యత్వ నమోదు

తిరుమలగిరి : తిరుమలగిరిలో రజక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం అధ్యక్షుడు పులిమామిడి సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రజక సంఘం సభ్యులందరూ సభ్యత్వాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి భిక్షం, ప్రచార కార్యదర్శి గంగాధర్, యాకయ్య, రమేష్, నరేష్, అంతయ్య, వీరయ్య పాల్గొన్నారు.



సభ్యత్వం ఇస్తున్న రజక సంఘం నాయకులు

ఎండలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

అర్వపల్లి: వడదెబ్బ బారిన పడకుండా ఉపాధి కూలీలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ గోపి కోరారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో గురువారం ఉపాధి హామీ పథకం పనులను, వననర్సరీని పరిశీలించారు. ఉపాధి కూలీలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఆరె సైదులు, వెంకన్న, మేట్లు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

అర్వపల్లి : ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మండల పరిధిలోని అడివెంల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేడబోయిన ప్రవీణ్, వజ్జె రవి, కొమ్మనబోయిన వెంకన్న, అశోక్, మల్సూరు, రవి, శతకోటి వెంకన్న, ఎస్‌కె. అన్వర్, బోళ్ల వెంకన్న, ఎం. యాదగిరి, మల్లయ్య పాల్గొన్నారు.